

త్యాగరాజు

Jayadev

# పర్లైట్ ఈజ్ వైట్!

రైటో—రి టెన్—ఏప్పీ—రెరెరె—మాలాంటివాళ్ళు—మీలాంటివాళ్ళలా అంటుంటే వినకూడదు. అంటే మీ రనకూడదని తాత్పర్యం—నా మాట వినండి. ఒక్క మెతుకు'పట్టుకుని అన్నం పదును చూడ కూడదు. ఆ మెతుకు తప్ప మిగతా అన్నమంతా ఉడికి ఉండబ్బుగా—ఏం ?—అది మొండి మెతు కనుకోండి. దానిది పాషాణ హృదయం అనుకోండి. గమ్మున కరగదు — అంటే ఉడకదు—అలాగ—ఈ కథ వినకుండా బావుండదని అనకండి. మిగతా వాటికన్నా బావుందని చాలామంది అన్నారు—ఎవరికీ నేను చూపెట్టలే దనుకోండి, అయినా వారు అభి ప్రాయపడ్డారు. పడితే తప్పు లేదుగా! పైగా రాస్తే నేనే రాయాలని మా బామ్మ అనేది—ఇప్పు డావిడ లేదనుకోండి. ఆవిడున్నప్పుడు నేను రాయనూ లేదు. రాతంటే గుర్తొచ్చింది—కాస్త వినండి—సస్పెన్సుతో మీకు ఆయాసం వస్తుంది. రాసినవాణ్ణి నాకే బోధపడందే— ఓరి మీ ముఖం —అదే బంగారంగానూ; వినవయ్యా—చాలా సింపిల్ స్టోరీ. ఆట్టే అంతస్తులు లేవు. ఓ అబ్బా యుంటాడు. అతని పేరు ఆనంద్. ఎంత మంచి పేరో చూశారా—అతని కో చెల్లె లుంటుంది. పేరు అనూరాధ — గంభీరమయిన పేరు—ఓ ముసలి తండ్రి ఉంటారు. తండ్రిపేరు కాదు—కూతురు పేరు అనూరాధ. ఓనాడు ఆనంద్‌కి ఓ ఉత్తరం వస్తుంది—దేర్ బిగిన్స్ ది స్టోరీ—అంటే కథ అక్కడ మొదలు—కేక విని మోహన్—ఛా కాదు; ఆనంద్—తండ్రి ఉత్తరం తీసుకుంటాడు; కవరు. లిప్త ఆలోచించి, చించి చదువుతాడు. చదు వుతూ బిగిసిపోతాడు—ఎందుకు ? కంటెంట్సు చదివి—

"మీరు చాలాసార్లు మా ఊరు వస్తానని రాసి, రాలేదు. దైవానుగ్రహంవల్ల నేనే మీ ఊరు వస్తు న్నాను—ఏ ట్రైనులో వస్తానో చెప్పలేను. నేరుగా మీ యింటికే వస్తాను—రమణ" అని ఉంటుంది.

తండ్రి మడత కుర్చీలో గంతేసి నిలబడుతాడు. 'ఆయ్! రాస్కెల్'—అంటాడు. ఈలోగా ఆ రాస్కెల్ ఆనంద్ వస్తాడు. చేతిలో అనపకాయ, మరో చేతిలో సంచీ—వ్యాపారం కాదు—మార్కెటెంగన్నమాట—తండ్రిని చూస్తూనే—"నాన్నా" అంటాడు సరుకులు బల్లమీద పెడుతూ.

నాన్న పుంజుకుంటాడు. నాన్నన్న పదం పుచ్చు కుని, "నాన్నట—ఛీ—నీకు నాన్న నయినందుకు సిగ్గుపడుతున్నాను. ఛీ వెధవా—ఛో—నా కొంప లోంచి— పెద్ద చదువు చెప్పించింది నన్ను—ఉద్ధ రిస్తావనా—భ్రమ—మీ తల్లి కిచ్చిన మాట కోసం చదివించాను—ఛీ—(టోన్ మారాలి కొంచెం) నా కొడుకు చచ్చాడనుకుంటాను. అసలు పుట్టనే లేదను కుంటాను." అంటూ చూరుకు వేళ్ళాడుతున్న భార్య పటంకేసి చూస్తాడు. కళ్ళల్లో కొంచెం నీళ్ళు తిరుగుతాయి కూడా.

"నానా, నాన్నా, న్నాన్నా" అంటాడు కొడుకు

"నాన్నా—అన్న" అంటుంది పక్కగదిలో ఉన్న అనూరాధ ఠీంగున ప్రేములోకి వస్తూ.

"నోర్మూయ్" అంటూ ముసలాయన కూతురు దవడ బద్దలేస్తాడు. కూతురు తూలి, నిభా యించుకోలేక, నేర్పుగా మడత — కుర్చీలో పడు తుంది. ముసలాయన కోపం పేట్రేగిపోతుంది. "ఫోరా—ఫో—చావు—చచ్చిఫో— పరువు—ప్రతిష్ఠ లేని బ్రతుకు—చావుకన్నా హీనం — ఫో—నా ప్రతిష్ఠ మంట కలవకముందే— ఫో—ఫోఫ్ఫో" అంటూ టేబులుమీదున్న అనపకాయ తీసి, తల మీద ఒక్కటి తగలనిస్తాడు—ఉత్తర క్షణంలో పగులుతుంది. ఏమిటి ? — అనపకాయ !

కొడుకు బిగుసుకుపోతాడు. కానబియాంకా, రాముడు, అబ్దుల్‌ఖాదర్ వంటి, తల్లిదండ్రులు చెప్పిన మాటలు మీరని పురాణ పురుషులు గుర్తుకు వస్తారు. తలమీద క్రాపులో ఇరుక్కున్న అనప గింజలు దులుపుకుంటూ తండ్రికేసి శాంతంగా చూస్తాడు. ఆనక తల్లి—పటంకేసి చూసి, నోట్లో చెయ్యి కుక్కేసుకుంటాడు.—పొంగిపొరలే దుఃఖం అన్నమాట-గుమ్మందాకా వెళ్ళి—గడపవతలో కాలూ, యివతల లో కాలూ పెట్టి—చటుక్కున వెనక్కు చూస్తాడు.

కుర్చీలో చెల్లెలు ఠీంగున లేచి, "అన్నయ్యా—అన్నయ్యా—వొద్దు, వెళ్ళద్దు—నన్ను వొంటరి వెళ్ళద్దు—వద్దన్నయ్యా" అంటూ దేవులాడు తుంది. ఆనంద్ చెల్లెలి తల నిమురుతూ "పిల్లి తల్లి! బెంబేలుపడక; నిజం నిలకడమీద తెల్సి

(త్రిస్యాయిలో)

స్తుంది—" అంటాడు గంభీరంగా. తండ్రి ఇద్దర్నీ చెరో రెండు డైలాగులూ చెప్పుకోనిచ్చి ఆనక కూతురు రెక్కపుచ్చుకు లాగేసి—"ఫోరా—పో" అంటాడు కొడుకుకేసి చూస్తూ—"వెళ్ళు—రైలు క్రింద తలకాయ పెట్టు" అంటూ సలహా కూడా ఇస్తాడు. కొడుకు అతి శాంతంగా చూసి, రోడ్డున పడతాడు. పడి, పడి చెట్లూ, పుట్టలూ దాటి ఊరి బయటకు వచ్చేస్తాడు. ఇక్కడో నేపథ్యం—(పగిలిన) ఆనపకాయ ముక్కల మీంచి అనూరాధ — వెక్కివెక్కి ఓ పాట పాడుతుంది. పాట చివరికి—ఆనంద్ రైలుకట్ట మొదటికి వచ్చేస్తాడు—తండ్రి— కోర్కె తీర్చాలనే సంకల్పం కొద్ది రెండు పట్టాల మధ్యా నడుస్తూంటాడు ఉత్సాహంగా. తండ్రి—కోర్కెను తీర్చే సత్పురుషుణ్ణి చూసిన ఉత్సాహంతో రైలు ఎదురొచ్చేస్తూంటుంది—ఆనంద్ నడక హెచ్చిస్తాడు.

రైలు—కట్ట దిగువ ఓ టాపులేని కారులో ఉన్న చలవ—కళ్ళజోడు యీ సీను చూసి, సంబర పడుతుంది. గార్డేమో అతను అని తమాయించుకోబోతుంది—కానీ, గార్డు రైలుకి ఎదు రెందుకు వెళ్తాడు—అవును, వెళ్ళడు— కళ్ళజోడు కారులోంచి దిగి—అతని పేరు తెలీక—ఆగండాగండంటూ అతనికూడా పడుతుంది. రైలు శర వేగంతో వచ్చేస్తూంటుంది. ఆనంద్ స్థిమితంగా నడుస్తూనే ఉంటాడు. "జోడు" అదే పనిగా అరుస్తూ పరిగెత్తి—తూలి, పడి, లేచి, పరిగెడుతూనే ఉంటుంది. ఉన్నట్టుండి, ఆనంద్ వెనక్కు తిరిగి చూస్తాడు—ఎవరు—ఎవరో — ఆడపిల్ల పట్టాలమధ్య పడి లేవలేక పోతూంటుంది. ఆనంద్ వెనక్కి పరిగెత్తి— ఆమెను పట్టుకుని, దగ్గరసా వచ్చిన రైలువాత పడకుండా తప్పించి—తప్పించుకుంటాడు.

రైలెళ్ళిపోతుంది—పెద్ద చప్పుడుతో.

"ఆత్మహత్యకి పూనుకుంటారా—తప్పు కాదూ" అంటా డతను కళ్ళజోడు ఆమెను.

రైలుకింద పడిపోయింది ఆనంద్ కాదూ—

ఇదేమిటీ—అబ్సర్డు.

కాదు సూపర్ నాచురాల్టీ.

ఆమె క్షణం ఉబ్బి తబ్బిబ్బవుతుంది. ఆత్మహత్య కూడదని, అతను ఆమెకు దారిపొడుగునా చెప్తూనే ఉంటాడు. ఇద్దరూ లిసి టాపులేని కారు చేరుకుంటారు. ఆనంద్ స్టీరింగు ముందు కూర్చుని "ఎక్కండి" అంటాడు. ఆమె అతని పక్కన కూర్చుంటుంది. కారు శరవేగంతో పరుగు మొదలెడుతుంది. ఆమె అతనికేసి చూడబోయి, అతను తనవైపే చూస్తూండడంవల్ల చేతిలో ఉన్న వేనిటీ బ్యాగువేపు చూస్తుంది. ఇద్దరి ముఖాల మీదా చెరో నవ్వూ వస్తుంది— అబ్బాయిలోంచి అబ్బాయి బొమ్మా—అమ్మాయిలోంచి అమ్మాయి బొమ్మా—తెల్లటి ఉలిపిరి— బట్టలు కట్టుకుని బయటకు వస్తారు. వచ్చి గాలిలో తేలి—ఎదురొస్తున్న దేవతల పల్లకీ వంటిది ఎక్కి "పోదామా—గాలిలోన తేలి—గగనసీమల వెంట—జంట—పోదామా—హోహో— ఓహోహోహ్హో పోదామా" అని పాడుకుంటూ కారుకి మూడడుగుల ఎత్తులో గాలిలో ప్రయాణం ప్రారంభిస్తారు—అబ్సర్డు కాదు—వాళ్ళ "తలపులు"—కింద కారులో 'వాళ్ళు' మనోభావాలు ప్రదర్శిస్తూ—పక్క చూపులు చూస్తూంటారు.

పాటయ్యేసరికి కారు దిగ్గివ ఆమె—ఇంటి ముందు ఆగుతుంది. ఆనంద్‌కి ఎడ్రసు ఎలా తెలుసనా—ఏం ? ఆమె చెప్పిఉండకూడదా ? లేకపోతే —డాష్ బోర్డుకి అతికించి ఉండుండకూడదా—

అమ్మాయి—తండ్రి పనివాళ్ళముందు వేస్తున్న గంతులు ఆపి, యువతలకు ఎచ్చి—"ఏం తల్లీ, యింత ఆలస్యం చేశావు—నే నెంత గాభరా పడుతున్నానో తెలుసా" అంటాడు; దాన్ని ప్రకటిస్తూ.

తల్లి కిలకిలా నవ్వి—"లేదు నాన్నా—మరేం—ఆలస్యం అయ్యింది—కాదు—రైలు— దారిలో—మరేం. రౌడీలు—యాక్సిడెంటు — ప్రమాదం — రైలు — ఈయనేం. ఈయనే నన్ను రక్షించారు —చాలా మంచివారు—హి" అంటుంది. హి అంటే నవ్వన్నమాట.

ఏమ్టీ—"పచ్చి" అబద్ధం అంటారా. అసలు వేళకి అదే "ఎండి" పోతుందిలెండి. ఎందుకంత కంఠశోష—అబద్ధం అనా — భలేవారు — సూపర్ నాచురాల్టీ లైన్ ఓన్లీ యిన్ లయ్యింగ్ అన్నాడు



ఎవరో—అంటే కథల్లో ఎంత మంచి అబద్ధం ఉంటే అంత రంజుగా ఉంటుందన్నమాట.

ఇవతలపక్క ఆనంద్—తండ్రి మీసాలు బిగదీస్తాడు. "రానీ—ఆ రమణ ఎవతో—దాని కథ ఏవిటో యిప్పుడే తేల్చేస్తాను—రానీ—రానీ—" అంటాడు. తీరా వచ్చే సమయంలో "అమ్మడూ—నే నిప్పుడే వస్తా" అంటూ ఎందుకు, ఎక్కడకు వెళ్ళేదీ చెప్పకుండా వెళ్ళిపోతాడు. అమ్మాయి—"అలాగే నాన్నా" అంటూ సూదీ దారంతో—వస్తుంది—సావిట్లో కుర్చీలో కూర్చుని కుట్టుకుంటూ ఉంటుంది—కుట్టుపననా—ఛ—హాబీ—ఎంబ్రాయిడరీ — వర్కు అన్నమాట—మూడు టాకాలు తీసి, ముచ్చటగా నవ్వుకుంటుంది. అంతలోనే దీర్ఘంగా గాలి వదిలి దిగాలు పడుతుంది. ఎందుకో—నస్పెన్సు—అన్నయ్య గుర్తుకు వచ్చా డనుకోండి.

ఇంతలో ఓ కంఠం—"ఆనంద్" అని వినబడుతుంది. ఆనంద్—చెల్లెలు లేచి గుమ్మంవైపు చూస్తూంది. చేతి—సంచితో ఒక కుర్రాడు గుమ్మం లోపల నిలబడి ఉంటాడు.—చాలా బావుంటాడు—ఈలోగా కుట్టు—సూది ఆమె బొటనవేలును కుడుతుంది. కుట్టుసూది కదా మరి—అబ్బా—అంటుంది చేతిలోది కింద పారేస్తూ. అంతే—ఆ పిల్లాడు చేతిలో బ్యాగు దిగ్గివ ఎత్తేసి, "అరెరె—రక్తం—ఎంత పని జరిగిందీ—అంటూ ఆమె వేలు పట్టుకుని ఉఫ్‌మని ఊదుతాడు. రక్తం కొంచెం తొంగిచూస్తుంది.

"అరెరె ! ఎలా—" అంటూ చుట్టూ చూస్తాడు. చొక్కా — ఎబ్బె — టై — అమ్మో — ఖరీదైనవి— 'ఆగండి' అంటూ ఆమె పైట చెంగులో ఓ బెత్తెడు—ముక్క చింపి ఆమె వేలుకి చుడతాడు.

ఎబ్బె — అంటారా — ఊర్కోండి— అదీ సూపర్ నాచురాల్టీయే !

ఆనక ముఖాముఖాలు చూసుకుంటారు. ఇదంతా వన్మినిట్—అంటే ఓ క్షణంలో జరుగుతుంది. ఆమె గుమ్మన—పరాయి మొగాడి సంగతి గుర్తొచ్చి—అల్లా, అసింటా జరిగి నిలబడుతుంది. నిలబడి, టర్బను చుట్టుకున్న జమీందారు గారిలా ఉన్న తన బొటనవేలుకేసి చూసుకుని, వేలు మీంచి అతనిమీదకు చూపు మళ్ళిస్తుంది. అతను ఉబ్బి తబ్బిబ్బయి—తికమక పడి, డ్రస్ సరిచేసుకుంటాడు. టై సర్దుకుంటాడు.

"మా అన్నయ్య లేడు" అంటుంది ఆ అమ్మాయి వేలుకేసి చూసుకుంటూ.

"ఆనంద్ మీ అన్నయ్యా—ఏమి నా అదృష్టం" రెండోముక్క మనసులో—మొదటిది పరగతంగా అంటా డతను.

ఈలోగా ముసలాయన వస్తాడు. వస్తూనే— "ఏదీ—ఆ రమణ వచ్చిందా" అంటాడు.

45–వ పేజీ చూడండి

# టు రైట్ ఈజ్ మై రైట్!

21 వ పేజీ తరువాయి

"నేనే రమణనండి" అంటూ అతను స్వీయ చరిత్ర చెప్పుకుంటాడు. ముసలాయన నిలబడలేక కుర్చీలో కూలబడతాడు. అతనూ (వేరే కుర్చీలో) కూర్చుంటాడు. అమ్మడు అనూరాధ బొటనవేలు వీర్లేనందువల్ల చూపుడువేలు నవులుకుంటూ పక్క గదిలోకి వెళ్లి, అటునుంచి పెరట్లోకి వెళ్లి—ఎలుగెత్తి చందమామమీద ఓ పాట—చందమామ హీరోయిన్లకి లోకువ—పాడబోయి తీరా పట్టపగలని గ్రహించి, సూర్యుణ్ణి చూసి, నాలిక్కరుచుకుని, మళ్లా సావిడి పక్క గదిలోకి వచ్చి, తలుపు— చాటునుంచి అతన్ని చూస్తూంటుంది.

ముసలాయన మధనపడతాడు. నిరపరాధయిన కొడుకు, నుదురుమీద నించుంటాడు. రైలు, మబ్బు, నీరు, నిప్పు—బుర్రలో గింగిరాలు తిరిగి ఆయన ముఖంలో స్థావరం ఏర్పరచుకుంటాయి. కాస్సేపు వీలుంటే మూర్ఛపడి—తేరుకుని, విషయం అబ్బాయికి తెలియజేస్తాడు.

"అరెరె" అంటాడు అబ్బాయి.

"నువ్వు రంగనాథం కొడుకువని నాకు—అసలు మగపిల్లాడివని తెలీదు. సంతకం చూసి మోస పోయాను—సరే—ఎలా జరిగేది అలా జరుగుతుంది—నిన్ను చూసీ చూడ్డంతోనే ఎక్కడో చూసిన ముఖంలా ఉందనుకున్నాను—నువూ—నువ్వెరగవులే—బాగా నెలల పిల్లాడివి అప్పుడు—అంటాడు.

ఏం—నెలల పిల్లాణ్ణి చూసి, చెట్టంత అయ్యాక పోలిక—కట్టడం కష్టమనా—వీలుపడదంటారా—పోనివ్వండి—తండ్రిపోలిక పిల్లాడనిపిద్దాం—సరే....

—అచ్చు నువ్వు మీ నాన్న పోలిక—ఒకే మూసలో పోసినట్లున్నావు—అని అనేస్తాడు.

ఆనక ఏం జరుగుతుందంటారా— హ్హా—నే చెప్పలా— ఊపిరాడని హైరాణ ఉంటుందని—హాపి సస్పెన్స్—మీ తరం కాదు. ఒకవేళ మీరు కనుక్కున్నా, క్షణంలో మార్చేస్తాను—నేను చెప్పను—కథ చివర చెప్తే ఎలా?—కావలసివస్తే—కథ తీసుకోండి. వద్దా— ఏం— అబ్సర్డిటీస్ అంటారా—పోండి—మీతలకాయ—ఎన్ని లోకోత్తరమైన సినిమాలు; భూమ్మీద తన కొడుకును ఆనపకాయతో కొట్టిన తండ్రి ఉన్నాడా—ఏ కథలో అయినా—మీ నాన్న గారు మిమ్మల్ని ములక్కాడతో కొట్టారా—అది వేరు—ములక్కాడతో కొట్టడం రివాజే—కానీ—ఇక్కడ ఆనపకాయ—ఆహా— నాకే ఆనందంగా ఉంది—ఆనక రైలుకి ఎదురు వెళ్లటం—అబ్బాయిని అమ్మాయి రక్షించబోవడం—తీరా అబ్బాయే ఆమెను రక్షించానని చెప్పడం—ఆత్మహత్యకి వెళుతూ, వెరకొన్ని, అది తన్నని ఉద్ఘాటించడం—ఇవలా కట్టుకున్నారని గుర్తుపెట్టుకోడం—అన్నిటికన్నా—ఆ టెంపర్ ఎపిసోడ్- అదే కదండి యీ కథకి వెన్నెముక; ఎన్ని నావెల్టీలు—యిలాంటి కథలు చాలా రాశాను. ఎన్నంటారా—కొన్ని వేళ్ల కాగితాలు నిండాయి. వతనుగా ఓ కొట్లో పేపరు కొంటుంటే "సార్! మీకు పేపరు రీటేలు వ్యాపారమా" అని అడిగాడు ఆ కొట్టువాడు. అడగడూ మరి; అంత కాగితం కొంటే—ఎవరి తరం అలా కొని రాయడం. టు రైట్—యీజ్ మై రైట్—ఆల్‌రైట్—రాత—నా తలరాత—తప్పదుమరి—ఏంచేస్తాం." ★



# ఇజ్ రాయిల్ రాబిన్ హుడ్

12-వ పేజీ తరువాయి

యోనా అనుమానించలేదు. "రేపు బ్యాంకులో కనిపించినప్పుడు తిరిగిచ్చేస్తే చాలు!" అని పెర్రీని పంపించేశాడు.

పెర్రీ అతన్ని నిద్రనుంచి లేపినందుకు క్షమాపణలు చెప్పుకుని చల్లగా జారుకున్నాడు.

పెర్రీ బ్యాంకుకి రెండు వందల గజాల ఇవతల సైకిల్‌దిగి ఒక చెట్టుకి ఆనించి, బ్యాంకు ద్వారం సమీపించాడు. అక్కడ షోల్మో అనే అతను కాపలా కాస్తాడు. పెర్రీనిచూసి, సెలవులు హాయిగా గడిచాయా అని అడిగాడు.

పెర్రీ చాలా అప్యాయంగా జవాబు చెప్పి షోల్మోతో వచ్చినపని చెప్పాడు. పైకమంతా ఎవరికీ తెలికుండా తీసివెయ్యమని అధ్యక్షుడు చెప్పినట్లు తను చెప్పాడు. షోల్మో సంచులు వెతికి తీసుకొచ్చాడు

మొత్తం అయిదు సంచులు నిండాయి. షోల్మో చేతనే టాక్సీ కూడా పిలిపించుకుని, ఎక్కి వెళ్లిపోయాడు.

రెండు నిముషాల తర్వాత చెట్టుకి ఆనించిఉన్న సైకిల్‌ని తీసుకుని ఇద్దరు పోలీసులు వచ్చారు. సైకిల్‌ని దొంగలించినట్లు రిపోర్టువస్తే వెతికి, దానిని గుర్తుపట్టారుట. షోల్మోని, ఏమయినా తెలుసా అని అడిగారు.

షోల్మోకి ఏమీ తెలియలేదు. చుట్టుప్రక్కల దొంగలాగ కనిపించే మనిషి నెవరినయినా చూశావా అని అడిగారు పోలీసులు. లేదన్నాడు షోల్మో! అయినా వారికి సంతృప్తి కలుగలేదు. కాపలా కాసేవాడు నిజం చెప్పటం లేదని అనుమానం కలిగి, అతన్ని ఇంకా ప్రశ్నించారు. అంతక్రితం గంటసేపూ ఏమి చేస్తున్నావని అడిగారు. షోల్మో అంతా చెప్పాడు. పెర్రీ అధ్యక్షుడి తరఫున వచ్చి వెళ్ళినట్లు చెప్పాడు కాని, డబ్బు తీసుకొని పోయినట్లు చెప్పలేదు.

పోలీసువారు ఫయిష్‌టీ వాంగన్‌ని కలుసుకున్నారు. ఆయన ధోరణిబట్టి సైకిల్ దొంగతనంకన్నా పెద్ద నేరమే ఏదో జరిగి ఉంటుందని అనుమానించారు. తిరిగి షోల్మోనే పరీక్ష చేశారు. మొదట అయిష్ట పడినా, చివరకు జరిగిందంతా చెప్పాడు, అతను.

ఇంతలో అధ్యక్షుడు ఫయిష్‌టీవాంగన్ కూడా బ్యాంకుకి వచ్చాడు. మొత్తం 1,25,000 ఫ్రాయిల్ పవున్‌లూ, 25,000 డాలర్ల విలువకల ఇతర కరెన్సీల పైకమూ దొంగలించినట్లు తేలింది.

వెంటనే పెర్రీకోసం వేట ప్రారంభించారు.

పెర్రీ మొట్ట మొదట రమత్ హషరావ్ మాబరా (కాందిశీకుల 'కాంప్') లో కనిపించాడుట. ఇక్కడ యెమెన్‌నుంచి వచ్చినవారు కూర్చున్న చోటుకి వచ్చి, సంచీ తెరిచి అక్కడ ప్రతి మనిషికీ ఒక పది పవున్‌ల నోటు ఇచ్చాడుట. మరొక 'మాబరా'లో పైకం పంచవలసిరావటంచేత అవసరంగావెళ్ళిపోతున్నానని, ఇంకా ఎవరికయినా డబ్బు కావలసివస్తే, పిలుచుకు రమ్మనీ చెప్పాడుట! విభ్రాంతులయిన ఆ యెమెన్ కాందిశీకులు చుట్టుప్రక్కలవారిని పిలుచుకు వచ్చారు. పెర్రీ వారందరితో ప్రభుత్వమే అందరికీ శత్రువులు కాబట్టి, గూఢ విప్లవకారుల ఉద్యమానికి నాయకుడయిన మెనాచెమ్‌బెయిగిన్‌ని బలపరచాలని చెప్పాడు.

ఈ వింత వ్యక్తి ప్రత్యక్షమయిన సంగతి కాంప్‌లో పాకిపోవటంతో చాలామంది అక్కడికి మూగారు. పెర్రీ వారందరికీ పైకం పంచిపెట్టి రోడ్డు వైపుగా నడిచి వెళ్ళిపోయాడు. సరిగా అత నక్కడికి రాగానే